ప్రజాశక్తి

శనివారం 28 డిసెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు

మంత్రి పదవికి

అమిత్‌షా రాజీనామా చేయాలి

- 30న ఆర్డీవో కార్యాలయాల వద్ద నిరసన
- జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నేతల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను ఆ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని వామపక్షాల నేతలు డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ నెల 30న ఒంగోలు, కనిగిరి, మార్కాపురం రెవెన్యూ డివిజనల్ కేంద్రాల వద్ద జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఒంగోలు సుందరయ్య భవన్లో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానకరంగా పార్లమెంట్ సాక్షిగా దూషించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా వామపక్షాలు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయన్నారు. దేశమంతా అమిత్ షా చర్యలను ఖండిస్తున్నా ఆయన ఏమాత్రం తగ్గటం లేదన్నారు. రానున్న కాలంలో కార్పొరేట్ శక్తులకు సంపదను మరింత దోచిపెట్టేందుకు ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తున్నారన్నారు. ఒక నియంతత్వ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి జమిలి ఎన్నికల పేరుతో ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రమైన ప్రయత్నం చేస్తోందన్నారు. కార్పొరేట్ శక్తులు ఒక ఎజెండా ముందుకు తీసుకొచ్చాయని, విజన్ 2047 పేరిట ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో, ప్రధాని మోడీ చెబుతున్నదంతా కార్పొరేట్ల ఎజెండా, విజన్ మాత్రమేనని తెలిపారు. కార్పొరేట్ల విజన్ ను అమలు చేసేందుకు బిజెపి తీవ్రమైన ప్రయత్నం చేస్తోందని, అందులో భాగమే అంబేద్కర్‌ని

▶ 2లో

11,505 హెక్టార్లలో పంట నష్టం

- వర్షాలకు ఏడు రకాల పంటలు నీటమునక
- పీసీపల్లి మండలంలో పర్యటించిన జేడిఏ శ్రీనివాసరావు

పీసీపల్లిలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న జేడీఏ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మూడు రోజులుగా కురిసిన వర్షాలకు జిల్లాలో 11,505 హెక్టార్లలో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనాలు రూపొందించింది. నష్టం రోజురోజుకూ పెరుగుతోంది. ఏడు రకాల పంటలు నీటమునిగాయి. దిగుబడిపై ఆశలు కనిపించడం లేదు. 18 మండలాల్లో 155 గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. 8,853 మంది రైతులను బాధితులుగా తేల్చారు. వరి 776 హెక్టార్లు, మినుము 5016 హెక్టార్లు, శనగ 1686 హెక్టార్లు, కొర్ర 45 హెక్టార్లు, అలసంద 3266 హెక్టార్లు, నువ్వు 126, పొగాకు 590 హెక్టార్లలో దెబ్బతిన్నాయి. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వ్యవసాయశాఖ అధికారులు పర్యటిస్తున్నారు. పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్నారు. జేడిఏ శ్రీనివాసరావు పీసీపల్లి మండలంలో దెబ్బతిన్న మినుము తదితర పంటలను శుక్రవారం నాడు పరిశీలించారు. ఇక పశ్చిమ ప్రాంతంలో మిర్చిని కాపాడుకునేందుకు రైతులు నానాఅవస్థలు పడుతున్నారు. ప్లాస్టిక్ పట్టలను కప్పుతున్నారు. గురువారం నాడు పశ్చిమప్రాంతంలో పర్యటించిన కలెక్టర్ అన్సారియా స్వయంగా మిర్చి రైతుల బాధలను పరిశీలించారు. వర్షాల వల్ల పడుతున్న ఇబ్బందులను రైతులు కూడా కలెక్టర్‌కు వివరించారు. కలాల్లో ఎండబెట్టిన మిర్చి పలు చోట్ల తడిసింది.

మాజీ మంత్రి ఆదిమూలపు

క్యాంప్ కార్యాలయం వద్ద రచ్చ

- వైసీపీ మండల అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డిని తోసేసిన సురేష్
- 'సామంతుల' ఆందోళన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం రచ్చ జరిగింది. వైసిపి

▶ 2లో

సామంతుల రవికుమార్‌రెడ్డి

31నే పింఛన్ల పంపిణీ

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జనవరి 1న పంపిణీ చేయాల్సిన పింఛన్లను ఈ నెల 31వ తేదీనే పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు 30వ తేదీనే నగదును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పింఛన్ పంపిణీదారులు వారి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పింఛన్ 31న పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పాలన్నారు. గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రచారం వల్ల అందరూ అందుబాటులో ఉండే అవకాశం ఉందన్నారు. అదే రోజు 100 శాతం పంపిణీ జరిగేలా చూడాలన్నారు. బయోమెట్రిక్ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు ఇద్దరూ కూడా ఉదయం 5.30 నిమిషాలకు పింఛన్ పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారుల లాగిన్ లో ప్రతి అరగంటకు ఒకసారి పింఛన్ పంపిణీకి సంబంధించి పర్యవేక్షించాలన్నారు. సంబంధిత సిబ్బందితో మాట్లాడాలని అన్నారు. పంపిణీ కాని పింఛన్‌ను ఆ రోజు సాయంత్రానికి సెర్ప్ అకౌంట్లో ఉంచాలన్నారు. రిమార్కులు కూడా నమోదు చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, బాపట్ల, చీరాల ఆర్డీవో పి గ్లోరియా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దర్శిలో నిరసన ర్యాలీలో పాల్గొన్న బూచేపల్లి, వైసిపి నేతలు, కార్యకర్తలు

ఎన్నికల హామీలు

తుంగలో తొక్కారు..

- పేదలపై వేల కోట్ల విద్యుత్ భారాలు
- దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి
- వైసిపి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-దర్శి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిందని, పేద ప్రజలపై రూ.15,485 కోట్లు విద్యుత్ భారాలు మోపటం అన్యాయమని దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో దర్శిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పదుల రోడ్డులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూట్ ఇంజనీరు కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి శివప్రసాద్‌రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. విద్యుత్ కార్యాలయం వద్ద బూచేపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చారని, ఎన్నికలు అనంతరం హామీలన్నీ మర్చిపోయి పేద ప్రజలపై భారం మోపడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇసుక మాఫియా పాలన నడుస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు

▶ 2లో

• జల..జల..జలపాతం..

ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోనలో జలపాతం పర్యాటకులకు కనువిందు చేస్తోంది. సిఎస్‌పురం మండలంలో గత నాలుగు రోజులుగా వర్షాలు పడుతుండటంతో భైరవకోనలో జలపాతం ఉధృతి పెరిగింది. దాదాపు 100 మీటర్ల ఎత్తు నుంచి జలజలా జాలువారుతున్న జలపాతం భక్తులకు, పర్యాటకులకు ఆహ్లాదం పంచుతోంది.

- ప్రజాశక్తి, సిఎస్‌పురం రూరల్

వైపాలెంలో దేవాదాయ శాఖ అధికారుల సర్వే

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక వైపు ఉన్న ఎస్టీ కాలనీ పరిధిలోని 300 కుటుంబాలకు సంబంధించిన ఇంటి స్థలాల భూములు సర్వే నెంబర్ 51లో ఉన్నాయి. అయితే గత 20 ఏళ్ల నుంచి సర్వే నెంబర్ 51లో ఉన్న స్థలాలన్నీ దేవాదాయ శాఖకు చెందిన స్థలాలుగా రికార్డుల్లో నమోదై ఉండడంతో స్థానికంగా గల ఆ గృహాల యజమానులు తాము రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి నోచుకోవడం లేదు. ఆ స్థలాలను అమ్మాలన్నా, కొనాలన్నా ధర పలకడం లేదు. దీంతో తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని దేవాదాయ శాఖకు అర్జీలు అందజేసి న్యాయం చేయాలని కోరారు. ఈ క్రమంలో శుక్రవారం జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు యర్రగొండపాలెం వచ్చారు. తన సిబ్బందితో కలిసి ఎస్టీ కాలనీలోని సర్వే నెంబర్ 51లో ఉన్న స్థలాలను పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. అక్కడి స్థలాల యజమానులతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతర యర్రగొండపాలెం పట్టణంలోని శివాలయం, కోనేరులను సందర్శించి అక్కడి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 51లో ఉన్న భూ యజమానులకు న్యాయం చేస్తామని అన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి తేజ, యేసేబు, గాంధీ, నాగూర్, రహమతుల్లా, కోటా డేవిడ్, యేసు, అజీజ్, కందూరి గురు తదితరులు పాల్గొన్నారు.

కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్

క్యాంప్ కార్యాలయం వద్ద రచ్చ

(మొదటిపేజీ తరువాయి)

శింగరాయకొండ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డిని మాజీ మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయం నుంచి బయటికి తోసివేయటం చర్చగా జరిగింది. దీంతో కార్యాలయం బయట కూర్చుని రవికుమార్ ఆందోళన చేశారు.

ఈ నెల 23న బింగినపల్లిలో సామంతుల రవికుమార్‌రెడ్డి ఇంటి పైకి వెళ్లి కొందరు వ్యక్తులు బీభత్సం సష్టించారు. ఈ విషయంలో పోలీసులు సామంతుల రవికుమార్‌రెడ్డి ఫిర్యాదును పక్కనపెట్టారు. చివరికి రవికుమార్‌రెడ్డి మీదే కేసు పెట్టారు. ఈ విషయంపై పోలీసులతో మాట్లాడాలని రవికుమార్‌రెడ్డి, కొందరు వైసిపి నేతలు ఆదిమూలపు సురేష్‌ను అడిగారు. గతంలో ఎన్నికల సమయం నుంచి వీరి మధ్య ఉన్న వివాదం నేపథ్యంలో సామంతుల రవికుమార్‌రెడ్డిపై సురేష్ దురుసుగా ప్రవర్తించారు. క్యాంపు కార్యాలయం నుంచి బయటకు తోసివేయడంతో అక్కడ ఉన్న కార్యకర్తలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. రవికుమార్‌రెడ్డి బయటకు వచ్చి వైసిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దష్టికి కూడా తీసుకుపోతానని రవికుమార్‌రెడ్డి చెప్పారు. ఈ విషయం మండలంలో పెద్ద చర్చగా సాగింది.

అమిత్‌షా రాజీనామా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అవమానిస్తూ ఒక మత ఏజెండాను ముందుకు తీసుకొచ్చిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. లేకపోతే ఒక నియంతత ప్రభుత్వం దేశంలో ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ నెల 30న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం జరుగుతుందని, కార్యక్రమంలో ప్రజలు మద్దతు ఇచ్చి పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ పార్లమెంట్‌లో అంబేద్కర్‌ని అవమానించటమంటే రాజ్యాంగాన్ని అవమానించినట్లని తెలిపారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిఎస్ విద్యా సాగర్ మాట్లాడుతూ ఈ నెల 30న జిల్లాలో జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు ఎంఎస్ సాయి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, హక్కులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో హోంమంత్రి మనువాద సంస్కతిని ప్రజలలోకి చొప్పిస్తున్నారని తెలిపారు. అమిత్ షా రాజీనామా కోరుతూ ఈ నెల 30న జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లూరి మురళి, సిపిఐ నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు. కె. వీరారెడ్డి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఎల్.రాజశేఖర్ పాల్గొన్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుమ్మా రాముడు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

బీసీ సంక్షేమ సంఘం గిద్దలూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుమ్మా రాముడు ఎంపికయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేములపాటి చెన్నయ్య నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ యాదవ్, గిద్దలూరు పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సుండి వెంకట రమణలు గుమ్మా రాముడుకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పడకండ్ల రమణ, బిసి సంఘ నాయకులు పాణ్యం రవి గౌడ్ పాల్గొన్నారు.

నియామక పత్రం అందిస్తున్న బిసి సంఘ నాయకులు

పాము కాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పాము కాటుకు గురై వ్యక్తి మతి చెందిన ఘటన మండల పరిధిలోని వేములకోట గ్రామములో శుక్రవారం సాయంత్రం జరిగింది. అందిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుంజే చెన్నయ్య(45) తనకు తెలిసిన వారి పొలములకు వెళ్లి కూరగాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న పాము ఒక్కసారిగా చెన్నయ్యను కాటేసింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చెన్నయ్యను ఆటోలో మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించగా పరీక్షించిన వైద్యులు చెన్నయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు రోజు వారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. చెన్నయ్య ఒక్కసారిగా మత్యువాత పడడం తోటి చెన్నయ్య కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

గుంజె చెన్నయ్య (ఫైల్)

గుమ్మా రాజయ్యకు పీస్‌ఫుల్ అవార్డు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్యకు మదర్ థెరిస్సా మెమోరియల్ పీస్‌ఫుల్ అవార్డు 2024ను ఉత్తరప్రదేశ్‌కు చెందిన సహారా చారిటబుల్ ట్రస్ట్ తరపున శుక్రవారం ఆన్‌లైన్ ద్వారా అందజేసినట్లు గుమ్మా రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా వికలాంగులకు చేస్తున్న సేవలను గుర్తించి తనకు అవార్డును అందజేసినందుకు సహారా చారిటబుల్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ చైర్మన్, ప్రెసిడెంట్ డాక్టర్ ఆఖలాక్ అహ్మద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అమర్చిత ఫౌండేషన్ వారి సహకారంతో ఆదరణ వికలాంగుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలోని హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో శుక్రవారం 20 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమర్చిత ఫౌండేషన్ అధ్యక్షులు అట్లూరి లాజరు మాట్లాడుతూ యర్రగొండపాలెం ప్రాంతంలో ఉన్న పేదలకు తమ సంస్థ ద్వారా అనేక సేవలు చేస్తున్నామని తెలిపారు. తమ సంస్థలో సభ్యులుగా చేరిన వారికి వడ్డీ లేకుండా రూ.పది వేల వరకు రుణం అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ఉద్యోగ సంఘ నాయకులు ఆలేటి నాగయ్య, అగ్రికల్చర్ ఉద్యోగ సంఘం స్టేట్ కౌన్సిలర్ బూదాల చిన్నయ, చైల్డ్ రైట్స్ సభ్యులు మందా మరియబాబు, ఆదరణ వికలాంగుల ఫౌండేషన్ కన్వీనర్ జడ్డ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు తుంగలో తొక్కారు..

(మొదటిపేజీ తరువాయి)

200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగించాలన్నారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలో ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ అధికారి ఎస్‌కె.మహబూబ్‌బాషాకు వైసిపి నేతలు వినతి పత్రం అందించారు. తొలుత దర్శి తహశీల్దార్ కార్యాలయం వద్ద టిడిపి వారు విద్యుత్ ఛార్జీలకు జగనే కారణం అని చిన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా దానిని వైసీపీ వారు చించివేశారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని వివాదం ముదరకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు. నిరసన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, తూము సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి, ఎంపీపీలు శంకర సునీత, బ్రహ్మానందరెడ్డి, గోళ్ళపాటి సుధారాణి, అచ్చయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, నాయకులు మేడికొండ జయంతి, కాకర్ల కష్ణారెడ్డి, దేవప్రసాద్, కోరే చిన్నసుబ్బారావు, వెంకటేశ్వర్లు, ఇతడి దేవదానం, కెవి.రెడ్డి, కె.నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పులి ప్రసాద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సుబ్బారావు, కొల్లా భాస్కర్, కోటేశ్వరరావు, రమణారెడ్డి, డగ్లేస్, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లను తొలగించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో అనధికార లే అవుట్లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. మార్కాపురం మున్సిపాలిటీలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలుదారులకు అవగాహన కల్పించకుండా వేసి విక్రయించారని అన్నారు. అలాంటి వాటిని గుర్తించామని, వారికి నోటీసులు కూడా జారీ చేశామని తెలిపారు. అక్రమ లేఔట్లలో గృహాలు నిర్మించుకునే వారికి ప్లాన్ మంజూరు చేయబడదని హెచ్చరించారు. అక్రమ లే అవుట్లను తొలగించని పక్షంలో చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఇ-పంట నమోదు చేయించుకోవాలి: ఏవో

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం కష్టంశెట్టి పల్లె గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ 2024-25కి సంబంధించి రైతులు రబీ సీజన్లో వేసిన ప్రతి పంటను ఇ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. తద్వారా అతివృష్టి, అనావృష్టి వల్ల నష్టపోయిన పంటలకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం, పంటల బీమా, మద్దతు ధర, సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ సహాయాలు అందుతాయని తెలిపారు. అనంతరం క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మద్దిరాలపాడులో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని మద్దిరాలపాడులో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రీసర్వేలో అనేక తప్పిదాలు జరిగాయని రైతులు తెలిపారు. గతంలో జరిగిన గ్రామ సభలో అనేక అర్జీలు అందజేశారు. దాంతో పాటు ఈ రెవెన్యూ సదస్సులో మరో నాలుగు అర్జీలు అందజేశారు. తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ మట్లాడుతూ గతంలో జరిగిన తప్పిదాలను సరిచేసేందుకే రాష్ట్రప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయరు రత్నకుమార్, ఆర్ఐ రమేష్, విఆర్ఓలు జి మాధవి, పి ప్రవీణ్, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

మినుము పంట పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలో రబీ సీజనులో మినుము పంట 335 ఎకరాలు రైతులు సాగు చేశారని, ఈ వర్షాలకు మినుము చేలల్లో నీళ్లు నిలబడి పంట కాయ దశలో ఉన్నందువలన కాయలోకి వర్షపు నీరు చేరి విత్తనాలు మొలక వచ్చిందని వ్యవసాయాధికారి యుగంధరరెడ్డి తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మినుము, కంది పంటలను ఆయన పరిశీలించారు.

ప్రాథమిక నివేదిక ప్రకారం 335 ఎకరాలు దెబ్బతిన్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి నివేదిక అందజేశామని, కలెక్టర్ మార్గదర్శకాలకు అనుగుణంగా నష్టపరిహార జాబితా అంచనా వేస్తామని రైతులకు తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కంభం రూరల్

ప్రకాశం జిల్లా కంభం పట్టణ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో కంభం మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి(54) మతి చెందగా నడింపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మొదట తీవ్రంగా గాయపడ్డ ఇద్దరినీ అంబులెన్స్‌లో కంభం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సుబ్బారెడ్డిని గుంటూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి 3
శనివారం 28 డిసెంబర్ 2024

ఆస్తి కోసం.. పిన్నిని చంపిన తనయుడు అరెస్టు

వివరాలు వెల్లడించిన డిఎస్‌పి నాగరాజు

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి నాగరాజు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆస్తి, బీమా డబ్బుల కోసం సొంత పిన్నినే హత్య చేసిన కేసులోని నిందితుడిని అరెస్టు చేసినట్లు మార్కాపురం డిఎస్‌పి యు.నాగరాజు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. డిఎస్‌పి కథనం ప్రకారం...యర్రగొండపాలెం మండలం గుర్రపుశాల గ్రామానికి చెందిన సింగరపు పెద్ద సంజీవయ్యకు ఇద్దరు భార్యలు. చిన్న భార్య సింగరపు చిన్న కోటమ్మ, పెద్ద భార్య కుమారుడు సింగరపు చెన్నయ్య మధ్య కుటుంబం వివాదం ఉంది. ఆస్తి విషయంలోనూ తగాదాలు ఉన్నాయి. దీంతో చెన్నయ్య తమ పిన్ని చిన్న కోటమ్మను ఎలాగైనా చంపాలని పథకం పన్నాడు. అందులో భాగంగా వెండి, బంగారు ఆభరణాలను శుభ్రంచేసేందుకు ఉపయోగించే సైనైడ్‌ను తెచ్చి తనదగ్గర పెట్టుకున్నాడు. ఈ క్రమంలో నెల 21న గ్యాస్ డబ్బులు తీసుకొద్దామని చెప్పి నమ్మించి చిన్న కోటమ్మను బైకుపై యర్రగొండపాలెం తీసుకొచ్చాడు. పనులు ముగించుకొని సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంటికి బయలు దేరాడు. స్థానిక హెచ్‌పి గ్యాస్ ఆఫీసు వద్ద కూల్ డ్రింక్ బాటిల్‌లో తన వెంట తెచ్చిన సైనైడ్ కలిపి చిన్న కోటమ్మ చేత తాగించాడు. దీంతో ఆమె అక్కడి క్కడే చనిపోయింది. చిన్న కోటమ్మ పేరుతో టిడిపి, జనసేన సభ్యత్వాలు కట్టించి నామినీగా తన పేరు పెట్టుకున్నాడు. చిన్నకోటమ్మ హత్యను యాక్సిడెంట్‌గా చిత్రీకరిస్తే బీమా డబ్బులు కూడా వస్తాయని అత్యాశతో ఆమె బైకుపై నుంచి పడిపోయి చనిపోయినట్లు చిత్రీకరించడానికి ప్రయత్నించాడు. వివాదాల నేపథ్యంలో కోటమ్మను తానే హత్యచేసినట్లు అనుమానిస్తారని భావించిన చెన్నయ్య ఈనెల 26న గుర్రపుశాల విఆర్‌ఒ కాశా వెంకట సత్యనారాయణ వద్ద లొంగిపోయాడు. విఆర్‌ఒ ఈ విషయాన్ని పోలీసులకు తెలిపాడు. సిఐ ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఎస్‌ఐ చౌడయ్య నిందితుడు చెన్నయ్యను అదుపులోకి తీసుకొని విచారించాడు. చిన్నకోటమ్మ యాక్సిడెంట్‌లో చనిపోలేదని,ఆస్తి, బీమా డబ్బుల కోసమే చెన్నయ్య ప్రథకం ప్రకారం హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తు తేలింది. ఈ కార్యక్రమంలో సిఐ ప్రభాకరరావు, ఎస్‌ఐ పి. చౌడయ్య, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

దుండగులు తగలబెట్టిన జెసిబి

జెసిబికి నిప్పంట్టించిన దుండగులు

ప్రజాశక్తి - చీరాల

గుర్తు తెలియని దుండగులు జెసిబిని నిప్పంటించిన ఘటన మండల పరిధిలోని తోటవారిపాలెం శివారు ప్రాంతంలో శుక్రవారం వెలుగు చూసింది. తోటవారిపాలెం శివారు ప్రాంతంలోని పంపింగ్ స్కీమ్ సమీపంలో నిలిపివున్న జెసిబిని తెల్లవారు జామున కొందరు గుర్తు తెలియని దుండగులు తగులబెట్టారు. మంటలను గమనించిన స్థానికులు జెసిబి యాజమానికి సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. జెసిబి యజమాని రామకష్ణ ఫిర్యాదు మేరకు ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జెసిబికి ఎవరు నిప్పంటిచారు. ?ఎందుకు అంటించారు..? అనే అంశాల పై పోలీసుల దర్యాప్తు లో తేలాల్సి ఉంది. రాజకీయ కారణాల నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగానే జెసిబిని తగలబెట్టి ఉంటారని స్థానికులు చర్చించుకుంటున్నారు.

బెల్లంఊట ధ్వంసం

ప్రజాశక్తి - చీరాల

నాటు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్‌శాఖ అధి కారులు శుక్రవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పట్టణంలోని రామ్ నగర్,ఐఎల్ టిడి పరిసర ప్రాంతాలలో నాటుసారా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. నాటు సారా తయారీ కోసం వినియోగించే 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు.

టిడిపి నాయకుడు కామేపల్లి మృతి

ప్రజాశక్తి-బాపట్ల

కృషి బాబు (ఫైల్)

బాపట్ల మండలం నరసాయ పాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, హైకోర్టు న్యాయవాది కామేపల్లి కృషి బాబు(70) శుక్రవారం తెల్లవారు జామున గుండెపోటుతో కన్ను మూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కషి బాబు టిడిపి ఆవిర్భావం నుంచి టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్నారు. టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరించారు. కృషి బాబు మతి పట్ల బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మాజీ ఎంపిపి మానం విజేత, టిడిపి నాయకులు దయా బాబు, చుండూరుపల్లి శివ, శ్రీనివాసరావు సంతాపం తెలిపారు.

జగన్ అవినీతి వల్లే విద్యుత్ భారాలు

ప్రజాశక్తి- అద్దంకి : విద్యుత్ ఛార్జీల పెంపు మాజీ ముఖ్యమంత్రి జగన్‌హన్ రెడ్డి అవినీతిలో భాగమేనని, వైసిపి ఐదేళ్ల పాలనలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను ఆర్థిక దోపిడీ చేసినట్లు తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కోనేటి అనీల్ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అనీల్ మాట్లాడారు. నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదన్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు రెగ్యులేటరీ అథారిటీ ద్వారా పెంచిన చార్జీలే ఇప్పుడూ అమలు అవుతున్నాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఛార్జీలు పెరిగితే ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచినట్లు నిరసనలు తెలపడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలోటిడిపి పట్టణ ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, యూనిట్ ఇన్‌ఛార్జి రామాంజ నేయులు, నర్రా శివకృష్ణ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న బ్యాంకు మేనేజర్

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - కర్లపాలెం : రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుదామని కర్లపాలెం యుబిఐ బ్రాంచి మేనేజర్ కె.మానస తెలిపారు. స్థానిక యుబిఐ బ్రాంచి ఆవరణలో రక్తదాన శిబిరానికి సంబంధించి కరపత్రాన్ని శు క్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ ఈనెల 31న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్లపాలెం రెడ్ క్రాస్ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు మాట్లాడుతూ రక్తదాన శిబిరం యుబిఐ వారి ఆధ్వర్యంలో, బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు రక్తం దానం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యుబిఐ సిబ్బంది పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న సిడిపిఒ కృష్ణ కుమారి

ముందస్తు వేడుకలు

ప్రజాశక్తి - పంగులూరు.

మండల పరిధిలోని కొండమూరు అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు శు క్రవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కొరిశపాడు సిడిపిఒ కష్ణకుమారి మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరీ జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. నూతన సంవత్సరం గ్రీటింగ్స్ చిన్నపిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పవరం సెక్టార్ సూపర్ వైజర్ పద్మజ, అంగన్‌వాడీలు అరుణ కుమారి, రమాదేవి, మాధవి,అంజలి, ఉదయ్ కుమారి పాల్గొన్నారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఇంకొల్లు

బైకు ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చీరాల డిఎస్‌పి మహమ్మద్ మోయిన్ తెలిపారు. హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ ఇంకొల్లు సిఐ రమణయ్య, ఎస్‌ఐ సురేష్ ఆధ్వర్యంలో శు క్రవారం బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఇంకొల్లు అవుట్ పోస్ట్ నుంచి పర్చూరు రోడ్డోని కొండా స్థూపం సెంటర్, సినిమా హాల్ సెంటర్ మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించటం వల్ల ప్రమాద సమయంలో ప్రాణప్రాయం నుంచి బయట పడవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు జెట్టిస్వామి, సోమపల్లి రామోహనరావు, కార్యదర్శి చుండు సాంబశివరావు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

భారతదేశం ఓ గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ లేని లోటు పూడ్చలేనిదని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మతిపట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం తెలిపారు మన్మోహన్‌సింగ్ దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. ఆర్థికమంత్రిగా తన మేధస్సుతో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. అధ్వానంగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను వద్ధి వైపు నడిపించడంలో మన్మోహన్‌సింగ్ పాత్ర అమోఘమన్నారు. ఆయన మతి దేశానికి తీరని లోటన్నారు. మన్మోహన్‌సింగ్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 2004 నుంచి 2014 వరకూ భారత ప్రధానిగా విశిష్ట సేవలందించారని తెలిపారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభం సమయంలోనూ ఆయన ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాయన్నారు.

గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-వేటపాలెం

మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్ వైజర్

కిషోర బాలికల వికాసం కోసం గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎస్.పుష్పవల్లి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కిషోర వికాసంపై శిక్షణా కార్యక్రమం శు క్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పుష్పవల్లి మాట్లాడుతూ కిషోర బాలికల శ్రేయస్సు కోసం గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీల ద్వారా బాలికలకు విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం గురించి తెలియజేయాలన్నారు ఫోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, ఉమెన్ ట్రాపింగ్ గురించి అవగాహన కల్పించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి అన్నం శ్రీనివాసరావు, డాక్టర్ స్వాతికిరణం, డాక్టర్ జయకుమార్, ఎంఇఒ జెవి.సుబ్బయ్య అంగన్‌వాడీ సూపర్ వైజర్ లీలావతి, డిసిపియు ప్రొడక్షన్ ఆఫీసర్ శ్రీప్రియ, లీగల్ ప్రొబిషన్ ఆఫీసర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు



పురస్కారం అందుకుంటున్న దొంతు ప్రభావతి

కవయిత్రి దొంతు ప్రభావతికి స్వర్ణ నంది పురస్కారం

ప్రజాశక్తి- భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామానికి చెందిన కవయిత్రి దొంతు ప్రభావతి స్వర్ణ నంది పురస్కారం అందుకున్నారు. హైదరాబాదులో కళా నిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించిన స్వర్ణ నంది పురస్కారాల మహోత్సవంలో ప్రభావతికి స్వర్ణ నంది పురస్కారం అందజేసి సన్మానించారు. కళానిలయం సాంస్కృతిక సంఘసేవ సంస్థ నిర్వాహకులు ఏ.సురేందర్, పుష్పలత ఆధ్వర్యంలో గత 26 సంవత్సరాలుగా అనేక మంది కవులను, కళాకారులను ప్రోత్సహిస్తూ స్వర్ణ నంది అవార్డులువ ప్రదానం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కష్ణ మోహన్‌రావు , సభాధ్యక్షులు విశ్వంభరా , సిఇఒ కాచం సత్యనారాయణ గుప్తా , గౌరవ అతిథులు మాజీ డిసిపి సుంకర సత్యనారాయణ, యూత్ లీడర్ ఆఫ్ ఫ్యాషన్ ఐకాన్ అనూప్ గాడిపల్లి, హెద్ది కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ , సమాజ సేవకులు కె.వీర భోగవసంత రాయులు , తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రెసిడెంట్ డాక్టర్ చింతపట్ల వెంకటాచారి , సామాజిక వేత్త, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు బండ సంగా రెడ్డి , శ్రీమాన్ తిరువాయిపేట పురుషోత్తం అయ్యాళ్యార్ , హైకోర్టు అడ్వకేట్ కుమార్ లయన్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ షాపుల యూనియన్ అధ్యక్షుడిగా మహేష్

ప్రజాశక్తి -రేపల్లె

మొబైల్ షాపుల యూనియన్ అధ్యక్షుడిగా రాసంశెట్టి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొబైల్ షాపుల యూనియన్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాసంశెట్టి మహేష్‌ను అధ్యక్షుడిగా ఐదవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మొబైల్ షాప్ యజమానులు యూనియన్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మొబైల్ షాపుల యజమానులకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కషి చేస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ సభ్యులకు ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించి వారి కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త, మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పంటల బీమా చెల్లించాలి : ఎఒ

ప్రజాశక్తి- పర్చూరు

మండల పరిధిలోని నూతలపాదు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పంటల బీమా ప్రీమియం సిఎస్ఇ సెంటర్ల ద్వారా చెల్లించేందుకు ఈనెల 31 వరకూ గడువు ఉన్నట్లు తెలిపారు. బ్యాంకుల ద్వారా చెల్లించేందుకు జనవరి 15 వరకూ గడువుఉన్నట్లు తెలిపారు. రబీలో శనగ, మొక్కజొన్న,జొన్న,మినుము, పెసర, వేరుశనగ పంటలు సాగుచేసిన రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సిబ్బంది మధుమోహన్ , రైతులు పాల్గొన్నారు.

30న నిరసనను జయప్రదం చేయాలి

వామపక్ష పార్టీల పిలుపు

ప్రజాశక్తి-బాపట్ల

భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని కోరుతూ ఈ నెల 30న నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. స్థానసిక అంబేద్కర్ భవన్‌లో వామపక్ష నేతలు శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా, నిరసనలు వెల్లువెత్తినా ప్రధాని నరేంద్ర మోడీ అమిత్‌షాను వెనకేసుకురావడం సిగ్గుచేటన్నారు. ఈనెల 30న జాతీయ నిరసన దినాన్ని పాటించాలని వామపక్షాలు సంయుక్తంగా నిర్ణయించినట్లు తెలిపారు. హోంమంత్రిగా అమిత్‌షా రాజీనామా చేయాలన్న డిమాండ్‌కు పిలుపు నిచ్చాయన్నారు. నిరసన కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని చీలలు రోడ్డు సెంటర్‌లోని చివకుల శేష శాస్త్రి స్తూపం వద్ద నుంచి బాపట్ల జమ్ములపాలెం ప్లై ఓవర్ వద్ద బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకూ నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కార్యదర్శి సిహెచ్. మజుందర్, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మేకల ప్రసాద్, సిపిఐ రెడ్ స్టార్ జిల్లా నాయకులు బాషా, వామపక్ష నాయకులు జెవి.శ్రీధర్, కోట నాగరాజు రెడ్డి,నాగేశ్వరావు తదితనేలే పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంగయ్య.

ధర్నా నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

ఆటో కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల : డ్రైవింగ్,లైసెన్సులు,ఫిట్నెస్ సర్టిఫికెట్లు గతంలో మాదిరిగా ఆర్‌టిఒ కార్యాలయం నుంచి ఇవ్వాలని కోరుతూ ఆటో డ్రైవర్లు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్ సుంచి పటేల్ నగర్ లోని ఆర్‌టిఒ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రైవేటీకరణ విధానాల్ని అవలంబిస్తుందన్నారు. అందులో భాగంగా రవాణారంగంలో ప్రైవేటీకరణ విధానాల్ని తీసుకొస్తుందన్నారు. జనవరి నుంచి ట్రాన్స్ పోర్ట్ రంగంలో లైసెన్సులు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు ప్రైవేటు వ్యక్తులు ద్వారా జారీ చేసే విధంగా ప్రభుత్వ సన్నాహా ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు యం. బుచ్చిరాజు మాట్లాడుతూ ఈ విధానాల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. లేకుంటే ఈ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపడతామని వాచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.బ్రహ్మం వెంకటేశ్వర్లు, కె.శ్రీను..రామకష్ణ, కె.కిషోర్, కె.మధు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు

హెల్మెట్ ధరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-మేదరమెట్ల, అద్దంకి

రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌పి తుషార్ దూడి

ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్‌పి తుషార్ డూడి తెలిపారు. మేదరమెట్ల, అద్దంకి పోలీస్ స్టేషన్లను ఎస్‌పి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పోలీసు స్టేషన్ల పరిసర ప్రాంతాలు, వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలను భద్రపరిచే విషయంలో పలు సూచనలు చేశారు. అనంతరం క్రైమ్ రికార్డులను పరిశీలించి నేర సమాచారాన్ని ఎప్పటికప్పుడు పొందుపరుస్తూ సక్రమంగా రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు. సిబ్బందితో ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు, శాఖపరంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ కొందరు నిర్లక్ష్యంగా, అతి వేగంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ ప్రమాదాల్లో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే మృతిచెందినట్లు తెలిపారు. అందుకు కారణంగా వారు హెల్మెట్ ధరించక పోవడమేనని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని ఎస్‌పి హెచ్చరించారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్‌పి మహ్మద్ మోయిన్, అద్దంకి పట్టణ ఇన్‌స్పెక్టర్ పి.కృష్ణయ్య, మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యర్థాల పొగతో ఇక్కట్లు

- రాకపోకలకు ప్రజల అవస్థలు
- దెబ్బతింటున్న పంటలు
- ఆందోళనలో రైతులు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-అమృతలూరు

వ్యర్థాలు తగులబెట్టడంతో వస్తున్న పొగ

అమృతలూరు గ్రామపంచాయతీలోని చెత్తా, చెదారాన్ని గ్రామ సమీపంలోని ఆర్‌అండ్‌బి రహదారి వెంట పడవేసి కాల్చుతున్నారు. దీంతో పెద్ద ఎత్తున పొగ వస్తుంది. పొగ కారణంగా రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు ఇక్కట్లకు గురవుతున్నారు. పొగ వల్ల పంటలు దెబ్బతింటున్నట్లు సమీపంలోని పంట పొలాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది గుట్టలుగా పోసిన వ్యర్థాలు సమీపంలోని పంట కాలువలోకి పడి అవి పూడిపోతున్నట్లు తెలిపారు. కాలువలో నీటి పారుదల నిలిచి అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. మండల కేంద్రమైన అమతలూరు దళితవాడ సమీపంలో గోవాడ వెళ్లే రహదరి వెంట పంచాయతీ సిబ్బంది చెత్తాచెదారాన్ని పడేవేస్తున్నారు. నెలకు ఒకసారి తగలబెడుతున్నారు. వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసనతో ప్రయాణికులు ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది. చెరుకుపల్లి నుంచి తెనాలి వెళ్లే ఆటోలు, ఆర్‌టిసి బస్సులు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రయాణికులు దుర్వాసనతో అల్లాడుతున్నారు. వ్యర్థాలను కాల్చడం ద్వారా వచ్చే పొగతో తాము ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు దళితవాడ ప్రజలు వాపోతున్నారు. దళితవాడ పట్ల అటు పాలకులకు ఇటు అధికారులకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామపంచాయతీలోని వ్యర్థాలను ఆర్‌అండ్ బి రహదారి వెంట వేయటానికి ఎవరూ అనుమతిని ఇచ్చారని వారు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ పరిధిలో అనేక చోట్ల పోరంబోకు స్థలాలు ఉండగా రహదారి వెంటే వేయటం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి చెత్తాచెదారాన్ని గ్రామానికి దూరంగా వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజాశక్తి దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ యర్రగొండపాలెంలోని వైసీపీ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి పీడిత ప్రజల గొంతుక అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, పెద్ద గురవయ్య, వైసీపీ మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, గంటా వెంకట రమణారెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణా బాయి, ఏకుల ముసలారెడ్డి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, కందూరి గురు, జబివుల్లా, గురిజేపల్లి వలి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలయినా ఉద్యోగుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటి నాయకత్వ స్థాయి సమావేశం ఒంగోలు నండూరి ప్రసాదరావు భవనంలో శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా తాళ్ళూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడినట్లు అయిందన్నారు. రెండు దశాబ్దాల నుండి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా సేవలందిస్తూ కరోనా సమయంలో సైనికుల్లా పనిచేసిన మగ ఆరోగ్య కార్యకర్తలను పర్మినెంట్ చెయ్యక పోగా కోర్టు నెపం చూపి వందల మందిని తొలగించడం అన్యాయమన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే విధులలోకి తీసుకోవాలని, వీధిన పడ్డ కుటుంబాలకు న్యాయం జరగక పోతే ఉద్యోగ, కార్మికులతో ఐక్య ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.సురేష్, కె.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సచివాలయ ఆరోగ్య కార్యదర్శులకు ఎఎన్‌ఎంలుగా, స్టాఫ్ నర్సు శిక్షణ పొందిన ఎఎన్‌ఎంలకు పదోన్నతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్‌ఎంతో మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

ఆర్టీసి ఆర్‌ఎంను కలసిన ఎస్‌డబ్ల్యుఎఫ్ కమిటీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎపిపిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కొత్త కమిటీ సభ్యులు రీజనల్ మేనేజర్ బి.సుధాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కొత్త కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆర్‌ఎం ఛాంబర్‌లో రీజనల్ మేనేజర్‌ను కలసిన ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు కొత్త కమిటీని పరిచయం చేశారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కొత్త కమిటీ సభ్యులకు రీజనల్ మేనేజర్ సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యప్పండ్డి, జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాసరావు, కార్యదర్శి డి మల్లికార్జునరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌డి పీరావలి, గౌరవాధ్యక్షులు జి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు డికె రావు, అల్లాడి సుబ్బారావు, ఎస్‌పి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వైసిపికి రాజీనామా చేస్తున్నా..

- త్వరలో భవిష్యత్ నిర్ణయం తీసుకుంటా..
- ప్రెస్‌మీట్‌లో ఎంఏసి మాజీ చైర్మన్ 'గుంటక'

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక రీడింగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయ జీవితం తెలుగుదేశం పార్టీతో మొదలైందన్నారు. 20 ఏళ్ల పాటు టిడిపిలో కొనసాగినట్లు తెలిపారు. కీర్తిశేషులు, మాజీ సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. ఆ తరువాత కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగినట్లు చెప్పారు. టిడిపిలో రెండు దఫాలు, కాంగ్రెస్‌లో ఒకసారి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా అవకాశం కల్పించారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తన భార్య

మాట్లాడుతున్న గుంటక సుబ్బారెడ్డి

క్రిష్ణవేణి కూడా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసినట్లు చెప్పారు. వైసిపిలో, టిడిపిలో తనకు అందరూ సహకారం అందించారన్నారు. వ్యక్తిగత కారణాలతో వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. వైసిపికి తనతో పాటు మరికొందరు రాజీనామా చేస్తారని చెప్పారు. తన మిత్రులు, కుటుంబ సభ్యులతో చర్చించిన తరువాత రాజకీయ భవిష్యత్‌పై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గుంటక సుబ్బారెడ్డితో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తాను కూడా రాజీనామా చేస్తున్నట్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ షెక్షావలి ఈ సందర్భంగా ప్రకటించారు. విలేకరుల సమావేశంలో గుంటక శంకరరెడ్డి, బత్తుల మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అద్దె ఇంటి కోసమని వచ్చే..

అపరిచితులతో జాగ్రత్త

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తాలూకా సిఐ అజయ్‌కుమార్

అద్దె ఇంటికోసమని వచ్చే అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని తాలూకా సిఐ అజయ్‌కుమార్ ప్రజలకు సూచించారు. నగరంలోని సమతానగర్‌లో జరిగిన దోపిడీ గురించి ఆయన మీడియాకు శుక్రవారం వెల్లడించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. సమతానగర్‌లో ఓ వృద్ధురాలి ఇంటికి ఓ అపరిచితురాలు ఈ నెల 19న అద్దె ఇంటి కోసమని వచ్చింది. వృద్ధురాలిని మాటల్లో దింపింది. ఆమె తెచ్చిన తినుబండారం వృద్ధురాలికి ఇచ్చింది. ఆ తినుబండారం తిన్న వృద్ధురాలు స్పృహ కోల్పోయింది. దీంతో అపరిచితురాలు ఆమె ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలను అపహరించుకొని వెళ్లింది. వృద్ధురాలు ఐదు రోజుల కోమాలో ఉంది. హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటోంది. స్పృహలోకి వచ్చిన అనంతరం తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు తాలూకా ఎస్‌ఐ సందీప్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ అజయ్‌కుమార్ ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అపరిచితులు ఎవరినీ లోపలికి రానివ్వొదని చెప్పారు. అద్దె ఇంటి కోసమంటూ.. ఎవరైనా వచ్చినా ఇతర కుటుంబసభ్యులు కూడా ఉన్నప్పుడే వారిని లోపలికి అనుమతించాలన్నారు. అపరిచితులు ఇచ్చిన తినుబండారాలు గానీ, పానీయాలు గానీ తీసుకోకూడదన్నారు. ప్రతి ఇంటి వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

తాలూకా సిఐ అజయ్‌కుమార్

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని

వైసీపీ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలులో పోరుబాట పేరిట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆ పార్టీ ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి చుండూరి రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చర్చి సెంటర్ లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన పార్టీ నాయకులు అక్కడి నుంచి సంతపేటలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎస్ఈ కార్యాలయంలోని విద్యుత్ శాఖ అధికారులకు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకులు జూపూడి ప్రభాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, వైసీపీ రాష్ట్ర నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కాకుమాను రాజశేఖర్ , పార్టీ నగర

ఒంగోలులో అధికారులకు అర్జీ ఇస్తున్న నాయకులు

మార్కాపురంలో నిరసన తెలుపుతున్న నాయకులు

అధ్యక్షులు కటారి శంకర్, కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్, పార్టీ నాయకులు దామరాజు క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

మార్కాపురం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు భారాలు మోయలేక అల్లాడిపోతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. వైసిపి పిలుపు మేరకు పెంచిన విద్యుత్ ఛార్జీలను నిరసిస్తూ మార్కాపురం పట్టణంలోని శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యుత్ ఇఇ పివి నాగేశ్వరరావు, డిఇఇ ఎస్.సియా నాయక్‌లకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వైసిపి మండల కన్వీనర్ పి.సత్యనారాయణ, ఎపి ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మీర్జా షంషీర్ అలిబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, ఎంపిపి బండి లక్ష్మిదేవి క్రిష్ణారెడ్డి, జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ చేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మహిళా శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న వివిధ ఉద్యోగాలకు జిల్లా ఎంపిక కమిటీ చైర్మన్, కలెక్టర్ జె.వెంకటమురళి అధ్యక్షతన శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఇంటర్వ్యూలు జరిగాయి. వన్ స్టాప్ సెంటర్ లో నాలుగు పోస్టులకు, డిసిపియులో రెండు పోస్టులకు, బాలసదన్‌లో మూడు పోస్టులకు ఇంటర్వ్యూలను జిల్లాస్థాయి కమిటీ నిర్వహించింది. 9 పోస్టులకు 90 దరఖాస్తులు రాగా అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులైన మహిళ శిశు సంక్షేమశాఖ పీడీ ఉమా, డిఎల్ఎస్ఎ గుంటూరు, బార్ కౌన్సిల్ చైర్ పర్సన్ గుంటూరు, సిడబ్ల్యూసి గుంటూరు, ప్రకాశం జిల్లాల చైర్మన్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

మేయర్ గంగాడ సుజాత

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పరిశీలిస్తున్న మేయర్ సుజాత

ఒంగోలు నగరంలో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ గంగాడ సుజాత తెలిపారు. కొత్త మామిడిపాలెంలోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో వీధి కుక్కలకు జరుగుతున్న కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను శుక్రవారం మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో సుమారు 5456 వీధి కుక్కలను గుర్తించడం జరిగిందన్నారు. వాటిల్లో ఇప్పటి వరకు 833 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిపించామని చెప్పారు. మిగిలిన కుక్కలకు కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తామని పేర్కొన్నారు. అన్నీ కుక్కలకు ఆపరేషన్ లు చేయించడానికి సుమారు సంవత్సరం రోజులు సమయం పడుతుందని పేర్కొన్నారు. నగరంలో వీధి కుక్కలను క్రమంగా నియంత్రించేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మేయర్ వెంట కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ మనోహర్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ ఎన్ పిచ్చయ్య, ఇన్స్పెక్టర్ షేక్ బాబ్జి, డాక్టర్ సుధీర్, కార్పొరేటర్లు ఆదిపూడి గిరిజా శంకర్ శాండిల్య, చింతపల్లి గోపి, టిడిపి నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు ఉన్నారు.

మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

'మన్మోహన్‌సింగ్' సేవలు మర్చిపోలేం...

ప్రజాశక్తి-మార్కాపురం

భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని పలువురు కొనియాడారు. స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శుక్రవారం నివాళులు అర్పించారు. దేశాభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే రాముడు, కే కిషోర్‌బాబు, ప్రసన్న మురళి, జె.రమణారెడ్డి, ఏ.అమతవల్లి, పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్లు ఎన్ రంగస్వామి, ఎన్‌విఎస్ఎన్ అంజనీ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

– కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా కూడా మన్మోహన్‌సింగ్ మృతిపట్ల సంతాపం తెలిపారు.

చర్చిని ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

చర్చిని ప్రారంభించిన బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని చందలూరు ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన చర్చిని జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, స్థానిక శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలకు అందరూ కుల, మత బేధాలు లేకుండా ఆకర్షణలు అవుతున్నారని అన్నారు. తాను చర్చిలకు ఎప్పుడు సహాయం చేస్తుంటానని అన్నారు. గత ప్రభుత్వంలో పాస్టర్లకు రూ.5వేలు ఇస్తే ఈ ప్రభుత్వంలో ఏమి చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు, వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న కాసు చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు

దేవస్థాన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని కాట్రగుంట పంచాయితీ వెంగళపల్లి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఎల్లమ్మతల్లి ఆలయ నిర్మాణానికి కాసు చారిటబుల్ ట్రస్టు తరపున గురువారం రాత్రి భారీ విరాళం అందజేశారు. మండలంలోని బచ్చలకూరపాడు పంచాయితీ కాసు ఎస్టేట్‌లో కాసు చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ కాసు వెంకటేశ్వరరెడ్డిని వెంగళలపల్లి గ్రామస్థులు కలిసి ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. స్పందించిన వెంకటేశ్వరరెడ్డి ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని వెంటనే రూ.1,01,116 గ్రామస్థులకు అందజేశారు. విరాళం అందించిన ట్రస్టు చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాట్రగుంట పంచాయితి ట్రస్టు సభ్యులు రాజాల రామిరెడ్డి, వెంగళపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

రంగ సాయి బ్రదర్స్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అయ్యప్ప భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని మండలంలోని ఉమ్మనపల్లి పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్ అన్నారు. విజయవాడ పట్టణంలోని గొల్లపూడి అయ్యప్ప స్వామి దేవస్థానంలో మువ్వా రంగ సాయి యాదవ్, మువ్వారంగ, నందనవనం నీటి సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపిటీసీ పెన్నా గురవయ్య సహకారంతో 800మంది అయ్యప్ప భక్తులకు శుక్రవారం అన్న వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ అధ్యక్షులు సలవారి శ్రీనివాసరావు, మువ్వా రంగ సాయి యాదవ్ బ్రదర్స్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి అయ్యప్ప ప్రసాదాలు అందజేశారు.

నేననుకుంటే ఇప్పుడు ఏమైనా చేయగలను

- కానీ ఎవ్వరినీ ఏమీ అనడం లేదు
- నాది కక్షపూరిత ధోరణి కాదు
- శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి- కొనకనమిట్ల

తాను అనుకుంటే ఏదైనా చేయగలనని, కానీ తానెవ్వరినీ ఏమీ అనడంలేదని, తనది కక్షపూరిత ధోరణి కాదని శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని మునగపాడు, మంగాపురం గ్రామాల్లో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. మునగపాడులో జరిగిన రెవిన్యూ సదస్సులో మాట్లాడుతూ గత జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గ పరిపాలనలో అవినీతి, మద్యం, భూ అక్రమాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రజల శ్రేయస్సు, సంక్షేమం మరచి వారి నాయకత్వ స్వలాభం కోసం పని చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో 90వేల మంది కుటుంబాలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మర్డర్ చేసినా తప్పుడు సాక్షాల వల్ల తప్పించుకోవచ్చునేమో కానీ ల్యాండ్ గ్రాఫింగ్ చట్టంలో తప్పు చేస్తే కఠిన శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో న్యాయం తప్పకుండా జరుగుతుందని అన్నారు. గతంలో ఇబ్బందులు పడ్డవారు నిర్భయంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫ్రీ ఓల్డ్‌లో కొన్ని వందల ఎకరాలు చేశామని తెలిపారు. గతంలో చేసినందున వాటిని రీ ఎంక్వయిరీ చేసి రైతులకు న్యాయం చేస్తామన్నారు. తాము కక్ష్య సాధింపుకు పోవడం లేదని అన్నారు. రైతు కడుపు కొట్టకూడదనే ఉద్దేశంతో సాధ్యమైనంత వరకు న్యాయం చేస్తామన్నారు. గతంలో ఏం జరిగింది. ఇప్పుడు ఏం జరుగుతుందో ప్రజల గమనించాలని కోరారు. తానిప్పుడు చేయదలుచుకుంటే ఏదైనా చేయగలనని, కానీ ఎదవ పనులు తాను చేయను, చేయనీయనని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ పరిపాలనలో మిగులు కరెంటు ఉంటే జగన్ ప్రభుత్వం రూ.1.28వేల కోట్లు విద్యుత్ బకాయిలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 4నెలలు కాకముందే రోడ్డు ఎక్కి ధర్నా చేస్తా అంటున్న జగన్‌రెడ్డి ఐదేళ్ల దుష్టపాలనలో ఎన్నిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారో గుర్తు చేసుకోవాలని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారో చెప్పనక్కర లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. తమది ప్రజల పక్షపాత ప్రభుత్వమని అన్నారు. ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చుతామని తెలిపారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం జరిగేలా చూడాలని తహశీల్దార్ సురేష్‌కు సూచించారు. ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. ఈసందర్భగా 25 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆవుల సురేష్, ఆర్ఐ మాధవరెడ్డి, సర్వేయర్ రాజశేఖర్, విఆర్ఓలు దిలీప్‌కుమార్, కె జానయ్య, రమేష్, సుబ్బారెడ్డి, మహమ్మద్ బాషా, పంచాయతీ కార్యదర్శి, టిడిపి మాజీ కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, నాయకులు పి శ్రీనివాసరావు, అంజిరెడ్డి, రమణారెడ్డి, గురవారెడ్డి పాల్గొన్నారు.

మునగపాడు రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

కనిగిరి నుండి వేములపాడు వరకు కొత్తగా నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులను శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆర్ అండ్ బి అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇళ్లు నష్టపోతున్న ప్రజల నుండి వినుతులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. గత ప్రభుత్వంలో వేములపాడు నుండి కనిగిరి రోడ్డుకు కనీసం గుంతలు పూడ్చాలని ఎన్నో వినతులు వచ్చినా కూడా రోడ్డు నిర్మాణ పనులు జరగలేదని అన్నారు. కొంతమేర పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు రాక మధ్యలోనే పనులు ఆపేశారని గుర్తు చేశారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గుత్తేదార్లకు పాత బకాయిలు కొంతమేర చెల్లించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. ప్రజలంతా రోడ్డు నిర్మాణ పనులకు ఆటంకం కలిగించకుండా సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారు.

రోడ్డు సమస్యలపై ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కోర్టు వివాదంలోని భూమిని ఆన్‌లైన్ చేయొద్దు

తహశీల్దార్ మంజునాథరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

తహశీల్దార్‌కి వినతి

ప్రజాశక్తి-సిఎస్ పురం

కోర్టు వివాదంలో ఉన్న భూమిని ఎవరిపై ఆన్‌లైన్ చేయవద్దని పామూరుకు చెందిన వరికూటి సుధాకర్‌రెడ్డి తహశీల్దారు మంజునాథరెడ్డికి సిఎస్ పురంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో వినతిపత్రం అందజేశారు. మండలంలోని అరివేముల పంచాయతీలోని చింతల పాలెం రెవిన్యూలో 119/5 సర్వే నెంబర్‌లో 79 సెంట్లు భూమిని మండలంలోని జంగంవారిపల్లి గ్రామానికి చెందిన శ్రీకరం వెంకటేశ్వర్లు వద్ద నుండి కొనుగోలు చేసినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ భూమి శ్రీకరం వెంకయ్య పేరు మీద ఆన్‌లైన్‌లో నమోదైందని, జంగంవారిపల్లి గ్రామానికి చెందిన కత్తులపల్లి కామేశ్వర్‌రెడ్డి, మాలకొండారెడ్డి అనువార్లు ఆ పొలం తమదంటూ దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై కోర్టును ఆశ్రయించగా విచారణ పూర్తయ్యేంత వరకు ఎవరు కూడా ఆ పొలంలోకి వెళ్ళవద్దని కోర్టు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నట్లు తెలిపారు. కావున ఆ భూమిని ఎవరిపై ఆన్‌లైన్ చేయకుండా నిలుపుదల చేయాలని, కోర్టు ఉత్తర్వులు దిక్కరించి ఎవరైనా భూమిలోకి వెళ్ళినట్లయితే అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను కోరారు.

దర్శి : సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్‌అన్నారు. మండలంలోని ఎర్రఓబనపల్లిలో రెవెన్యూ సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి కైపు సుబ్బారెడ్డి అధ్యక్షతన గ్రామంలో పలువురు సమస్యలపై దరఖాస్తులు అందించారు. పట్టాదారు పాసుపుస్తకాలు, ఆన్‌లైన్ వంటి సమస్యలు పరిష్కరించాలని ధరకాస్తులు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిఎస్ పురం : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ మంజునాథరెడ్డి తెలిపారు. సిఎస్ పురంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో గ్రామంలోని రైతులు సమస్యలపై అర్జీలు అందజేశారు. మ్యూటేషన్ తదితర వాటిపై 25 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రైతులు తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, టిడిపి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య, నాగిశెట్టి చినమాలకొండయ్య, బొబ్బురి రమేష్, బత్తుల వెంకటాద్రి పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న దర్శి తహశీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్

విద్యుత్ భారాలు తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి-బాపట్ల

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలలకే విద్యుత్, పన్నుల భారం మోపి ప్రజలను ఆర్థికంగా దెబ్బతీస్తుందని మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ మాజీ మంత్రి జిల్లా, వైసిపి అధ్యక్షుడు మెరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో వైసిపినాయకులు, రైతులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక వైపు కార్యాలయం వద్ద నుంచి విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేరుగ నాగార్జున, కోన రఘుపతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరునెలలకే ప్రజలపై పన్నుల భారం మోపిందన్నారు.విద్యుత్ చార్జీలు పెంపుతో రాష్ట్రప్రజలపై రూ.15వేల కోట్లు భారం పడిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు 200 యూనిట్లు ఉచితంగా ఇచ్చే పథకాన్ని కూడా అటక ఎక్కించేందుకు చూస్తున్నారని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను నమ్మించి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయటం సాధ్యం కాదని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి, గ్యాస్ తీసుకున్న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హులకు సంక్షేమ పథకాలు అందించి ఆదుకున్నట్లు తెలిపారు. అనంతరం ఈ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ విద్యుత్ అధికారులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్‌బాబు, ఉయ్యూరు లీలాశ్రీనివాసరెడ్డి, వడ్డిముక్కల డేవిడ్, దొంతిబోయిన సీతారామిరెడ్డి, ఏడుకొండలరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, చింతల రాజశేఖర్, ఆశ్వనీరెడ్డి, గొర్రుముచ్చు పుష్పరాజ్యం, వేల్పుల మీరాభి, చల్లా రామయ్య. మండే విజయ్ కుమార్, సయ్యద్ పేర్, జోగి రాజా, శాయిల మురళి, చిన్నపోతుల హరిబాబు, గంగిశెట్టి రత్తయ్య. మోర్ల సముద్రాల గౌడ్ , హుస్సేన్ పాల్గొన్నారు

బాపట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

వేమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

రేపల్లె : కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే ప్రజలపై విద్యుత్ భారాలు మోపమని హామీ ఇచ్చి, నేడు విద్యుత్ ఛార్జీలు పెంచి నిలువునా ముంచిందని వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరి గణేష్ ఆరోపించారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి విద్యుత్ ఛార్జీలు పెంచడం ఏంటని ఆయన ప్రశ్నించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వ హయంలో ఎస్‌సి,ఎస్‌టిలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ను అందజేశామన్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిమటా బాలాజీ, అనిల్, ఓబేదు, ప్రశాంత్ కుమార్, బొర్రా శ్రీనివాసరావు, శేషగిరి, కాటూరి శివ, గాలిమోటు రాజశేఖర్, వెంకటరామిరెడ్డి, పాపారావు, బసవయ్య, ప్రభాకర్, నాగేశ్వరరావు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో వినతి పత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

వేమూరు : కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపిం దని వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు విమర్శించారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.వేమూరు ప్రధాన సెంటర్ నుంచివిద్యుత్తు ఉపకేంద్రం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఎడిఎకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు డివి. లలిత కుమారి, బుల్లి ముంత ఏడుకొండలు, కోగంటి లవకుమార్, మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, నాగమల్లేశ్వరరావు, పడమట శ్రీనివాసరావు, సిరాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

చీరాల : ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలను తగ్గించాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ విద్యుత్ డిఇ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందించాలన్నారు. అనంతరం విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాన్ థామస్‌కు వినతిపత్రం అందజేశారు..కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వైసిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చీరాలలో ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి -భట్టిప్రోలు

భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రేపల్లె ఆర్‌డిఒరామలక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని అద్దేపల్లి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ రైతులకు భూసమస్యలు ఉంటే అర్జీలు అందజేసి పరిష్కరించుకోవాలన్నారు. అద్దేపల్లి నుంచి గూడవల్లి వరకు ప్రవహించే కనగాల అప్లోయెంట్ కాలువ పూడిపోవడంతో వర్షపు నీరు బయటికి వెళ్లే మార్గం లేక వందలాది ఎకరాలు నీట మునుగుతున్నట్లు రైతులు ఆర్‌డిఒ దృష్టికి తెచ్చారు. కాలువలో పూడిక, గుర్రపు డెక్క తొలగించాలని కోరారు. అనంతరం భూ సమస్యలపై రైతులు అధికారులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మేక శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఎస్. వెంకటరమణ,ఆర్ఐ ఫణి కుమార్, గ్రామ సర్పంచి దారా రవి కిరణ్మయి, జడ్‌పిటిసి ఉదయం భాస్కరి, విఆర్‌ఒలు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని ఐలవరం-1 సచివాలయ పరిధిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మేక శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలు ఉంటే అర్జీలు అందజేసి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు, ఎంపిటిసి మురుగుడు శ్రీనివాసరావు, ఆర్ఐ ఫణికుమార్, విఆర్‌ఒలు రత్నాకర్, లక్ష్మి, నాయకులు అనగాని ఏడుకొండలు, శ్రీనివాసరావు, తాతా రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో అర్జీలను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

చుండూరు : మండలం కేంద్రమైన చుండూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు నాగరాజరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న అర్జీలు అందజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మూడు అర్జీలు వచ్చినట్లు తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చుండూరులో మాట్లాడుతున్న తహశీల్దారు నాగరాజారావు

కొల్లూరు : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు బి. వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని తోకలవాని పాలెం పంచాయతీ పరిధిలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మొత్తం 8 అర్జీలు వచ్చినట్లు తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోకలవాని పాలెం గ్రామ సర్పంచి టి.కష్ణమోహన్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో మాట్లాడుతున్న తహశీల్దారు వెంకటేశ్వర్లు

ఎక్స్‌రే ప్లాంట్‌ను అందజేస్తున్న సిఐ

ఎక్స్‌రే ప్లాంట్ అందజేత

ప్రజాశక్తి - చీరాల

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చీరాల ఏరియా హాస్పిటల్‌కు ఎన్‌ఆర్‌ఐ తాడేపల్లి విజయకుమార్ ఆర్థిక సహకారంతో రూ.45వేల విలువైన డెంటల్ ఎక్స్‌రే ప్లాంట్, ఫిల్మ్ అందజేశారు. ఒన్‌టౌన్ సిఐ యం.శ్రీనివాసరావు చేతుల మీదుగా సూపరింటెండెంట్ సుభాషిణి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ ఎక్స్‌రే మిషన్ ప్రజలు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. అడిగిన వెంటనే వైద్యశాలకు ఎక్స్‌రే మిషన్ అందజేసిన రోటరీ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ పేద ప్రజలకు ఉపయోగపడే డెంటల్ ఎక్సరే మిషన్ అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకష్ణ, కరణం శ్రీనివాస బాబు,గుర్రం రాఘవరావు, శీరాం రమేష్, మామిడాల శ్రీనివాసరావు, డి.వి.సురేష్, జివై.ప్రసాద్,స్వామి, రామారావు, చీరాల కష్ణమూర్తి, శంకరరెడ్డి, రోటరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

కుట్టుమిషన్లు అందజేత

ప్రజాశక్తి-పర్చూరు

ట్రైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేస్తున్న మహిళలకు శుక్రవారం కుట్లు మిషన్లు పంపిణీ చేశారు. పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి పి.శాంతి చేతుల మీదుటా కుట్టు మిషన్లు అందజేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్, పర్చూరు రోటరీ క్లబ్ సంయుక్త సహకారంతో కుట్టు మిషన్లను పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు తోకల కష్ణమోహన్ తెలిపారు. ఈసందర్భంగా జడ్జి శాంతి మాట్లాడుతూ దాతలు అందించిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానంద రెడ్డి, సభ్యులు నాగభైరు శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రశేఖర్, కోటా శ్రీనివాసరావు, న్యాయవాదులు రావి సత్యనారాయణ, కొల్లా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి -రేపల్లె

ఉద్యమాలే ఊపిరిగా సిపిఐ వంద సంవత్సరాలపాలు అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించినట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు అన్నారు. సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక కార్యాలయంలో శుక్రవారం జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని వీరోచిత పోరాటాలను నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదేనని గుర్తు చేశారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చి ఆ దిశగా అనేక ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రామికుల పక్షాన పోరాడిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఎఐటియుసి నాయకులు ఎస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన బోధన అందించండి

అధికారులకు కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

సంక్షేమ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు మెరుగైన బోధనతో పాటు వారి ఆరోగ్య సంరక్షణకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. జిల్లాలోని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, వసతిగహ సంక్షేమ అధికారులు, ఇతర సిబ్బందితో శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో టెన్త్ , ఇంటర్మీడియట్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని పునరుద్ఘాటించారు. ఈ దిశగా ఇప్పటికే రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక, ప్రత్యేక శిక్షణా తరగతుల నిర్వహణపై ఆమె ఆరాతీశారు. విద్య, ఆరోగ్య, భద్రతకు సంబంధించి విద్యార్థుల నుంచి ఒక్క ఫిర్యాదు వచ్చినా బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి జనాభా అధికంగా ఉండడంతోపాటు ఆయా వర్గాల పిల్లలు సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటున్నారని తెలిపారు. ఈ దష్ట్యా హాస్టళ్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన చోట రూ.24 కోట్ల డిఎంఎఫ్ నిధులతో కొత్త భవనాలు నిర్మించడానికి తాను అనుమతిచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఎస్‌సి, ఎస్‌టి నివాస ప్రాంతాలలో రూ.40 కోట్ల ఉపాధిహామీ నిధులతో సిమెంటు రోడ్లను వేస్తున్న విషయాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. ఆయా వర్గాల అభివద్ధి కోసం అధికార యంత్రాంగం మరింత చురుగ్గా వ్యవహరించాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, బిసి సంక్షేమ అధికారి అంజల, మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారధి, వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, డిఎం,హెచ్‌ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డి.సి. హెచ్. ఎస్. సూరిబాబు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, డి.పి.ఓ. వెంకట్ నాయుడు, ఏ.పి. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ జయ, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డిఎంహెచ్‌ఒ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌ను కలసి.. మొక్క అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మొక్క అందజేస్తున్న డిఎంహెచ్‌ఒ

ఒంగోలులో హెల్మెట్ ధరించి..బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

హెల్మెట్ పెట్టుకుంటే చాక్లెట్

నగరంలో డీఎస్పీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యం లో పోలీసులు శుక్రవారం ఒంగోలు నగరం లోని ప్రధాన కూడలిలో హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ పెట్టుకొని బైక్ నడిపే వాహనదారులకు డీఎస్పీ చాక్లెట్ ఇచ్చి.. అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధిస్తామన్నారు. కార్యక్రమంలో ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు, ఎస్సైలు, సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

హెల్మెట్ పెట్టుకొని బైక్ నడిపే ద్విచక్రవాహనదారుడికి చాక్లెట్ ఇస్తున్న డీఎస్పీ

గిరిజన సమస్యల పరిష్కారానికి చర్యలు

కలెక్టర్ జె.వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకట మురళి

గిరిజన ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. గిరిజనుల ప్రత్యేక సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. గత గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కార విషయమై ఆయా శాఖల అధికారులతో ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వచ్చే గ్రీవెన్స్ నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై వచ్చిన అర్జీలను పరిష్కరించాలని తెలిపారు. గ్రీవెన్స్‌కు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. గ్రీవెన్స్ లో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు. ప్రజా సమస్యలపై 16 మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా అధికారులు ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. ఫిర్యాదులను సరైన కారణాలు చూపకుండా తిరస్కరిస్తున్నారని అన్నారు. ఆ ఫిర్యాదులు మరలా పునరావతం అవుతున్నాయని తెలిపారు. పునరావతమైన ఫిర్యాదులను రెండో స్థాయి అధికారికి పంపబడతాయన్నారు. అధికారి సరిగా పనిచేయలేదని తెలిపినట్లయితే వారిపై చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. పునరావతమైన ఫిర్యాదులను రెండో స్థాయి అధికారి పర్యవేక్షించి పరిష్కరించాలని తెలిపారు. ఫిర్యాదులకు ఎండార్స్మెంట్ ఇచ్చిన తర్వాత సంబంధిత అర్జీదారునికి ఫోన్ చేయాలన్నారు. అర్జీదారునికి పరిష్కారంపై వివరించి సంతప్తి పొందే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. లాగిన్ లో ఉన్న ఫిర్యాదులను 48 గంటలు గడిచినా కూడా కొన్ని శాఖల అధికారులు చూడటం లేదని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులు వారి పరిధిలోని తాసిల్దార్లతో మాట్లాడి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న అర్జీల పరిష్కారంపై కలెక్టర్ ఆరా తీశారు.

ఈవిఎం గోడౌన్ పరిశీలన

బాపట్ల జిల్లా: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్‌ను కలెక్టర్ జె.వెంకటమురళి తనిఖీ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ గోడౌన్‌ను అంతర్గత తనిఖీ లో భాగంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, తహశీల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్నవరం ఏకాంబరరావు, మహమ్మద్ గౌస్‌బాషా, కెవి రామకష్ణ, సిహెచ్ గంగయ్య, డి.రవి తదితరులు పాల్గొన్నారు.

భూముల పరిశీలన

పర్చూరు: జాతీయ రహదారి 167ఏ వాడరేవు-పిడుగురాళ్ల రహదారి నిర్మాణంలో పర్చూరు వద్ద భూ సేకరణ చేయనున్న భూములను కలెక్టర్ జె.వెంకటమురళి శుక్రవారం పరిశీలించారు. పర్చూరు మండలం, ఉప్పుటూరు వద్ద రహదారి నిర్మాణం కోసం సేకరించనున్న భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణం కోసం ఎంత మేర భూ సమీకరణ చేయనున్నారు అనే విషయమై సదరు భూముల వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, పర్చూరు తహశీల్దార్ బ్రహ్మయ్య, సర్వే అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను

తక్షణమే పరిష్కరించాలి: జేసీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు అధికారులు తక్షణమే పరిష్కారం చూపాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ కోరారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములలో సదరు లబ్ధిదారులు ఉన్నారా లేదా విచారించి చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆయన ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె రాజాదెబోరా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు కట్ట శ్రీనివాసరావు, తుపాకుల సురేష్, గళ్ళ నాగమణి, పందుగుల ప్రసాద్, ఎన్జీవో ప్రతినిధి షేక్ పఠాన్ మహమ్మద్ ఖాన్, ఆర్డీవోలు, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ ప్రఖర్‌జైన్

జనవరి నెలాఖరుకు

మరమ్మతులు పూర్తి చేయాలి

కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సంక్షేమ హాస్టళ్లలో మరమ్మతు పనులను జనవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. హాస్టల్స్ మరమ్మతు పనులపై ఇంజినీరింగ్ శాఖలతో శుక్రవారం కలెక్టరేట్‌లో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో పనులు పూర్తి చేయడంతోపాటు వాటి నాణ్యతను కూడా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఇతర ఇంజినీరింగ్ విభాగాలకు శాఖాపరమైన పనులు ఉండటంతో సమగ్ర శిక్ష అభియాన్ కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలలోని హాస్టళ్లను, ఏపిఈడబ్ల్యుఐడిసికి మిగతా నియోజకవర్గాలలోని హాస్టళ్లను కలెక్టర్ కేటాయించారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఏపిఈడబ్ల్యుఐడిసి ఈఈ భాస్కరబాబు, సమగ్ర శిక్షా అభియాన్ ఈఈ ఎం. మన్నయ్య, ఆర్ అండ్ బి. ఎస్ఈ దేవానందం, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.